తెలుగు డైలీ డిజిటల్
# సిరి
...People Voice | www.siridaily.com
శనివారం, ఫిబ్రవరి 15, 2025 | సంపుటి-1 సంచిక-65 పేజీలు - 08
The Largest Readers Local Digital



బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి..

# కొమురయ్యకు టీచర్ల షాక్!?


- ఢిల్లీ పబ్లిక్ స్కూళ్లకు పని చేసిన చైర్మన్.. గల్లీ పాఠశాలల గురించి పట్టించుకుంటాడా?
- కార్పోరేట్ విద్య, రియల్ ఎస్టేట్ రంగాల్లో దిగ్గజం
- ఉపాధ్యాయ వర్గాల్లో వ్యక్తమవుతున్నవ్యతిరేకత
- సందిగ్దంలో పడుతున్న బీజేపీ నాయకులు
- టీచర్లను మచ్చిక చేసుకోవడానికి పాట్లు

వివరాలు 3లో

కరీంనగర్ టీచర్స్ ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి మల్కా కొమురయ్యపై టీచర్ల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుంది.. సామాన్యుడిగా ఉండి అంచెలంచెలుగా కార్పోరేట్ స్థాయికి ఎదిగిన కొమురయ్యకు బీజేపీ అధిష్టానం ఎమ్మెల్సీ టికెట్టు కేటాయించింది. అయితే ఈ నియోజకవర్గం నుండి కొమురయ్యకు వ్యతిరేకత ఎదురవుతుంది.. కార్పోరేట్ విద్యను ప్రోత్సహిస్తున్న కొమురయ్య ప్రభుత్వ విద్యను ఎలా బలోపేతం చేస్తారనే ప్రశ్నను బహిరంగంగానే లేవనెత్తుతున్నారు..స్వార్థ రాజకీయాల కోసం కాకుండా ఉపాధ్యాయుల సమస్యలపై, ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేసే దిశగా పాటుపడే వారికే పట్టం కట్టాలని టీచర్లు యోచిస్తున్నట్లు తెలుస్తోంది.. ఈ విషయంలో కొమురయ్యకు ఉపాధ్యాయుల నుండి మద్దతు ఏ మేరకు లభిస్తుందో వేచి చూడాల్సిందే.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)





## గుమ్మడిదలను మరో లగచర్ల చేయకండి!



### తక్షణమే డంపింగ్ యార్డును రద్దు చేయాలి

- డంపింగ్ యార్డ్ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావిస్తా
- ప్రజాభిప్రాయం లేకుండా ఏర్పాటు చేయడం సరికాదు
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు
- జేఏసీ రిలే నిరాహారదీక్ష శిబిరాన్నిసందర్శించిన హరీశ్‌రావు

4

## నీళ్ల కోసం పోరాటానికి సిద్ధమవుదాం!



- సంగమేశ్వర, బసవేశ్వర సాగునీటి ప్రాజెక్టులను కాంగ్రెస్ నిర్వీర్యం
- బీఆర్ఎస్ కార్యకర్తలను సమాయత్తం చేయండి
- మాజీ మంత్రి హరీశ్‌రావు

4

## రాష్ట్రంలో పాలన మారలేదు!

- మారింది సీఎం, పార్టీ జెండా మాత్రమే..
- పది నెలల్లోనే కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకత
- బీజేపీ అభ్యర్థులు గెలిస్తే ప్రశ్నించే గొంతుకగా ఉంటారు..
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

2



## వర్గీకరణ ఎవరికి వ్యతిరేకం కాదు



- ఎస్సీ రిజర్వేషన్ల పై ఎలాంటి అనుమానాలు లేవు
- విపక్షాలు చేస్తున్న ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తిప్పి కొట్టాలి
- మంత్రి దామోదర్ రాజనర్సింహా
- ఎస్సీ వర్గీకరణ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్

2



## భూ ఆక్రమణపై సిరి సమరభేరి

సిరి ఎఫెక్ట్

- జిల్లా రెవెన్యూ శాఖలో ప్రకంపనలు
- కబ్జా భూమిని కాపాడేందుకు అధికారుల కసరత్తు
- ఎట్టకేలకు ఇది ప్రభుత్వ భూమి అంటూ బోర్డు ఏర్పాటు






సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల గ్రామ శివారులో గల సర్వే నెంబర్ 336లోని ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్నవిషయాన్ని సిరి దినపత్రిక వెలుగులోకి తెచ్చిన విషయం పాఠకులకు విధితమే. పదునైన వార్తా కథనాలతో జిల్లా రెవెన్యూ శాఖలో ప్రకంపనలు సృష్టించింది. భూ ఆక్రమణపై వరుస కథనాలు ప్రచురించిన సిరి కథనాలు సంబంధిత అధికారులను పరుగులు పెట్టించింది. రెవెన్యూ శాఖతో పాటు ఇంటలిజెన్స్ అధికారులు సైతం కబ్జాకు గురవుతున్న భూమిని క్షేత్ర స్థాయిలో సందర్శించి నిర్దిష్టమైన ఆధారాలు సేకరించారు. ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్న విషయం నిజమేనని అధికారుల పరిశీలనలో తేలింది. దీంతో స్థానిక రెవెన్యూ అధికారులు శుక్రవారం సదరు భూమిలో ఇది ప్రభుత్వ భూమి అంటూ హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడడంలో సిరి దినపత్రిక యాజమాన్యం చూపిన సాహసాన్ని కాసాల గ్రామ ప్రజలు అభినందించారు. అధికారులకు ముచ్చెమటలు పట్టించిన పదునైన సిరి దినపత్రిక కథనాలను వారు ప్రశంసించారు.

- హత్నూర, (సిరిన్యూస్)



# వర్గీకరణ ఎవరికి వ్యతిరేకం కాదు

**•మంత్రి దామోదర్ రాజనర్సింహా**

**అందోల్, ఫిబ్రవరి 14 సిరి న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన గంట వ్యవధిలో శాసనసభలో ప్రకటన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి దామోదర్ రాజనర్సింహ కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు లో భాగంగా రిజర్వేషన్ల ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య నాయకులకు, జిల్లాల అధ్యక్షులకు, కార్యకర్తలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సవివరంగా వివరించారు. ఎస్సీ వర్గీకరణ ఏ ఒక్క కులానికి, మతానికి వ్యతిరేకం కాదన్నారు. రిజర్వేషన్ల కేటాయింపు 2011 జనాభా లెక్కల ప్రకారం చేశారన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల పై ఎవరికి ఎలాంటి అనుమానాలు లేవన్నారు. విపక్షాలు చేస్తున్న ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తిప్పి కొట్టాలని విజ్ఞప్తి చేశారు రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ.ఎస్సీ వర్గీకరణపై ఏర్పాటు చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, సీనియర్ మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, లతో పాటు శాసనసభ్యులు, పార్టీ ముఖ్య నేతలు, వివిధ జిల్లాల డిసిసి అధ్యక్షులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వీర సైనికులకు నివాళిగా శాంతి ర్యాలీ



**సంగారెడ్డి, ఫిబ్రవరి 14 ( సిరి న్యూస్ )** ఉగ్రదాడిలో అమరులైన వీర సైనికులకు ఘనంగా నివాళులర్పిస్తూ సంగారెడ్డిలో సంయుక్త స్కూల్ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ జాతీయ జెండాలను పట్టుకొని ర్యాలీలో పాల్గొన్నారు.ఈ ఘటన జరిగి ఆరేళ్ళు పూర్తి అయిన సందర్భంగా వారిని స్మరించుకున్నారు.జవాన్ల అత్యున్నత త్యాగాన్ని ఎప్పటికీ మర్చిపోలేనిదని చింత ప్రభాకర్ అన్నారు.కార్యక్రమంలో మాజీ టీఎన్జీవోస్, రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ళ రాజేందర్, కూన వేణు, శ్రీధర్ మహేంద్ర, ఆర్ వెంకటేశ్వర్లు, పెరమళ్ళ నర్సింలు, సంయుక్త స్కూల్ సిబ్బంది ఉన్నారు.




# రాష్ట్రంలో పాలన మారలేదు!

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

**సంగారెడ్డి, ఫిబ్రవరి 14 ( సిరి న్యూస్ ) :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు గెలిస్తేనే ప్రశ్నించే గొంతుకగా ఉంటారని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్, బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ చెన్నమల అంజిరెడ్డి, మాల్క కొమరయ్యకి మద్దతుగా సంగారెడ్డి జిల్లా కేంద్రం లో కంది మండలంలోని ఎల్ ఎన్ కన్వెన్షన్ హాల్లో ఓటర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కిషన్ రెడ్డి, మెదక్ పార్లమెంట్ సభ్యులు, ఎంపీ రఘునందన్ రావు, జహీరాబాద్ మాజీ ఎంపీ బిబి పాటిల్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి తో పాటు రాష్ట్ర, జిల్లా నాయకులు, మండల నాయకులు, వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు గ్రాడ్యుయేట్ మేధావులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ మొత్తం కల్వ కుంట్ల కుటుంబం చుట్టూ తిరిగేలా పదేళ్లు పరిపాలన చేశారు, మార్పు రావాలని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ఇచ్చిన 420 అమలు చేయకుండా పూర్తి గా విఫలం అయ్యిందన్నారు. పదేళ్ళలో బిఆర్ఎస్ పై వ్యతిరేకత వస్తే కాంగ్రెస్ పార్టీపై 10 నెలల్లోనే వ్యతిరేకత పెరిగిందన్నారు. మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతుంది, రాష్ట్రంలో మార్పు రాలేదు..మారింది సీఎం, పార్టీ జెండా మాత్రమేనన్నారు. బిజెపి అభ్యర్థులు గెలిస్తే ప్రశ్నించే గొంతుకగా శాసనమండలిలో ఉంటారని, బీఆర్ఎస్ పార్టీ శాసనమండలిని నిర్వీర్యం చేసిందన్నారు. అసలు శాసనమండలి ఉందా లేదా అన్న అనుమానం కలిగేటట్లు బిఆర్ఎస్ వ్యవహరించిందని విమర్శించారు. హైదరాబాదులో నిరుద్యోగుల వద్దకు వచ్చి రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని హామీ ఇచ్చారని, కేంద్రం పీఆర్సీప్రకటించినా రాష్ట్రంలో మాత్రం ఇప్పటివరకు ప్రకటిం చలేదని తెలిపారు. రాబోయే రోజుల్లో కొత్త ఇంటర్నేషనల్ స్కూల్ మాట దేవుడెరుగు, ఉన్న స్కూల్లోకి రంగులు వేయలేని పరిస్థితి తెలంగాణలో వస్తుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కాంగ్రెస్, బిఆర్ఎస్ దెబ్బతీశాయన్నారు.

# చెప్పు తీసుకుని కొడుతా!

- కార్మికులపై చెలరేగిన సంగారెడ్డి డీఎస్పీ
- పత్రికల్లో రాయలేని విధంగా బూతు పురాణం
- సోషల్ మీడియాలో వైరల్
- డీఎస్పీ తీరుతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కార్మికులు
- క్షమాపణ చెప్పకుంటే ఆందోళనకు సిద్ధం



**సంగారెడ్డి, ఫిబ్రవరి 14(సిరిన్యూస్)** తమ న్యాయమైన డిమాండ్‌ను నెరవేర్చాలని కోరుతూ నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులపై ఓ పోలీసు అధికారి జులుం ప్రదర్శించారు....ఫ్రెండ్లీ పోలీ సింగ్ అంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చే పోలీసులు ప్రజాస్వామ్యబద్ధంగా ధర్నా చేస్తుంటే పోలీసు ఉన్నతాధికారే కార్మికులను చెప్పుతో కొడ తా అంటూ వ్యాఖ్యానించడం.. పత్రికల్లో రాయలేని బూతులు తిట్టడం పట్ల కార్మిక సంఘాలు దుమ్మెత్తిపోస్తున్నాయి...ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికి రాజ్యాంగం కల్పించిన హక్కు.. ఏవైనా చట్టపరమైన సమస్యలుంటే అందుకు తగిన విధంగా స్పందించాల్సిన పోలీసు లు ఇష్టారీతిగా వ్యవహరించడం వల్ల పోలీసు శాఖ అభాసుపాలవుతుంది. సంగారెడ్డి డీఎస్పీ ఏ.సత్త య్య గౌడ్ బూతు పురాణం బయటపడింది. సదాశివపేట ఎంఆర్ఎఫ్ కంపెనీ వద్ద ధర్నా చేస్తున్న కార్మికులపై డీఎస్పీ సత్తయ్య నోరు జారారు. తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ సుమారు 300 మంది కార్మికులు ధర్నా చేస్తున్నవిషయం తెలిసిందే. కార్మికుల ధర్నా విషయం తెలుసుకొని సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్యగౌడ్ పోలీసులతో కంపెనీ వద్దకు చేరుకున్నారు. ధర్నా విరమిం చాలని కార్మికులకు హెచ్చరికలు జారీ చేశారు. కార్మికులు మాట వినకపోవడంతో పత్రికలో రాయ లేని బూతులతో తిడుతూ...కార్మికులను చెప్పుతో కొడతా..అంటూ దుర్భాషలాడారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. డీఎస్పీ తీరుపట్ల కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న డీఎస్పీ ప్రవర్తన సభ్యసమాజానికి సిగ్గు చేటన్నారు. వెంటనే కార్మికులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని కార్మికులు డిమాండ్ చేశారు.



## బాలుడిపై వీధి కుక్కల దాడి!

- చిన్నారిని లాకెళ్లే ప్రయత్నాన్ని అడ్డుకున్న స్థానికులు
- ముత్తంగి గ్రామంలో ఘటన



**పటాన్‌చెరు, ఫిబ్రవరి 14(సిరిన్యూస్)** ఐదేళ్ల చిన్నారిపై వీధి కుక్కలు దాడి చేసి తీవ్రంగా కరిచాయి. అన్ని కుక్కలు కలిసి అతడిని లాకెళ్లే ప్రయత్నాన్ని స్థానికులు అడ్డుకున్నారు. శుక్రవారం పటాన్చేరు మండలం, తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ముత్తంగి గ్రామంలో న్యూటౌన్ కాలనీలో కాలనీలో ఖమ్రుద్దీన్ అనే వ్యక్తి కుటుంబంతో పాటు నివసిస్తున్నాడు. సాయంత్రం సమయంలో అతడి కుమారుడు ఉస్మాన్ కాలనీలో ఇంటిముందు ఆడుకుంటున్న సమయంలో ఐదు వీధి కుక్కలు అతడిపై దాడి చేసి తీవ్రంగా కరిచాయి. రక్తసిక్తమైన చిన్నారిని వీధి కుక్కలు లాక్కెళ్లే ప్రయత్నం చేశాయి. పిల్లవాడి అరుపులు విన్న స్థానికులు తక్షణం స్పందించి కుక్కలను అక్కడినుంచి తరిమివేశారు. కుక్కల దాడిలో ఉస్మాన్‌కు వీపుపై, చేతిపై, నడుముపై కుక్కలు తీవ్రంగా గాయపరిచాయి. కుటుంబ సభ్యులు తక్షణం ప్రైవేట్ దవాఖానాకు తరలించి చికిత్సను అందజేశారు. న్యూటౌన్ కాలనీలో అంగన్వాడీ కేంద్రం ముందు, పల్లె ప్రకృతివనంలో, నీటి ట్యాంక్ వద్ద పెద్ద ఎత్తున కుక్కలు నివసిస్తున్నాయి. తరచుగా అంగన్వాడీ పిల్లలపై కుక్కలు దాడి చేస్తున్నాయని కాలనీవాసులు పేర్కొన్నారు. తాము చిన్నారిని కాపాడని పక్షంలో అది తినేవని ఆందోళన వ్యక్తం చేశారు. తెల్లాపూర్ మున్సిపాలిటీలో కుక్కలను నియంత్రించడంలో అధికారులు విఫలం చెందారని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



## ప్రైవేటు స్కూళ్ల అరాచకాలను ఆపాలి

**నారాయణఖేడ్ ఫిబ్రవరి 14 (సిరి న్యూస్)** జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థులపై అరాచకాలను ఆపాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సిహెచ్ అశోక్ డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాల యజమాన్యం విద్యార్థులకు మానసికంగా ఒత్తిడిని గురి చేస్తున్నారు. ఫీజుల విషయంలో ప్రత్యేకంగా విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడాలి. కానీ విద్యార్థులకు ఇబ్బంది పెడుతున్నారు. వాళ్లకు మానసికంగా ఒత్తిడిని పెంచుతున్నారు. ఫీజులు కట్టకపోతే ఎండలో నిలబెడుతూ స్కూల్ నుంచి బయటకు పంపిస్తున్నారు. ఇలా జరిగితే ఏ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు నిఖిల్, అఖిల్, ప్రవీణ్, వరుణ్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



- ఢిల్లీ పబ్లిక్ స్కూళ్లకు పనిచేసిన ఛైర్మన్.. గల్లీ పాఠశాలల గురించి పట్టించుకుంటాడా?
- కార్పోరేట్ విద్య, రియల్ ఎస్టేట్ రంగాల్లో దిగ్గజం
- ఉపాధ్యాయ వర్గాల్లో వ్యక్తమవుతున్నవ్యతిరేకత
- సందిగ్ధంలో పడుతున్న బీజేపీ నాయకులు
- టీచర్లను మచ్చిక చేసుకోవడానికి పాట్లు




## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి..

# కొమురయ్యకు టీచర్ల షాక్!?

**కరీంనగర్ టీచర్స్ ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి మల్కా కొమురయ్యపై టీచర్ల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుంది.. సామాన్యుడిగా ఉండి అంచెలంచెలుగా కార్పోరేట్ స్థాయికి ఎదిగిన కొమురయ్యకు బీజేపీ అధిష్టానం ఎమ్మెల్సీ టికెట్టు కేటాయించింది. అయితే ఈ నియోజకవర్గం నుండి కొమురయ్యకు వ్యతిరేకత ఎదురవుతుంది.. కార్పోరేట్ విద్యను ప్రోత్సహిస్తున్న కొమురయ్య ప్రభుత్వ విద్యను ఎలా బలోపేతం చేస్తారనే ప్రశ్నను బహిరంగంగానే లేవనెత్తుతున్నారు..స్వార్థ రాజకీయాల కోసం కాకుండా ఉపాధ్యాయుల సమస్యలపై, ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేసే దిశగా పాటుపడేవారికే పట్టం కట్టాలని టీచర్లు యోచిస్తున్నట్లు తెలుస్తోంది.. ఈ విషయంలో కొమురయ్యకు ఉపాధ్యాయుల నుండి మద్దతు ఏ మేరకు లభిస్తుందో వేచి చూడాల్సిందే.**

(ప్రత్యేక ప్రతినిధి -సిరిన్యూస్)



### ఉపాధ్యాయుల్లో వ్యతిరేకత

కరీంనగర్, నిజామాబాద్, మెదక్,ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎంఎల్‌సీ బిజెపి అభ్యర్థి మల్కా కొమురయ్యపై ఉపాధ్యాయుల్లో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఆయన కార్పోరేట్ సంస్థల విద్యావేత్త, రియల్ ఎస్టేట్ కింగ్‌గా పేరుగాంచిన ఆయన పేదలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలకు ఏమి చేస్తారని గుసగులలాడుకుంటున్నారు. కొమరయ్య సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చి కార్పోరేట్ దిగ్గజంగా ఎదిగారు. ఆయన ఢిల్లీ పబ్లిక్ స్కూళ్లకు ఛైర్మన్‌గా చేశారు. పల్లవి కార్పోరేట్ విద్యాసంస్థలు అధినేతగా ఉన్నారు. సివిల్ ఇంజినీర్‌గా రియల్ ఎస్టేట్ రంగంలో మినర్వా కాంప్లెక్స్, జూబ్లీహిల్స్ లోని ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్, మహేంద్రహిల్స్ లోని ధనలక్ష్మీకాలనీ, మాధాపూర్ లో పల్లవి ఎన్ క్లేవ్, సికింద్రాబాద్ లో భువన టవర్స్ లాంటి వాటిని నిర్మించడంతో పాటు ఢిల్లీ, ముంబయి లాంటి నగరాల్లో కూడా ఆయన ఎన్నో ప్రాజెక్టులు చేపట్టారు. ప్రసాద్ ఆస్పత్రిని నెలకొల్పారు. అలాంటి కార్పోరేట్ వ్యాపారి అయిన కొమరయ్య ప్రభుత్వ విద్య గురించి పట్టించుకోరని అభిప్రాయం టీచర్ ఓటర్లలో వ్యక్తమవుతోంది. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతమైతే కార్పోరేట్ విద్యకు నష్టం జరుగుతుందని, అందుకోసం ఆయన అలా చేసే అవకాశం లేదంటున్నారు. ప్రభుత్వ విద్య బలోపేతం కావాలంటే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు పడుతున్న కష్టనష్టాలు పరిపూర్ణంగా తెలిసిన వారే ప్రభుత్వ పాఠశాలల బలోపేతం గురించి ఆలోచిస్తారు తప్ప కార్పోరేట్ విద్యాసంస్థల నిర్వాహకులు ప్రభుత్వ విద్య గురించి పట్టించునే అవకాశం ఉండదంటున్నారు. అందులోనూ విద్య, వ్యాపార రంగాల్లో కార్పోరేట్ ఆలోచనలు గల నేతే కాకుండా మతతత్వ బిజెపికి చెందిన నేత కావడంతో ఉపాధ్యాయ ఓటర్లు ఆయనకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు వేసే పరిస్థితి లేదని కొందరు ఉపాధ్యాయులు బహిరంగంగానే చెబుతున్నారు. గతలో కార్పోరేట్ విద్యాసంస్థల అధినేతలు గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలుగా ఎన్నికైనా వారు పేద విద్యార్థుల కోసం గానీ, నిరుద్యోగ యువత కోసం గానీ, ప్రభుత్వ ఉపాధ్యాయుల కోసం గానీ, ప్రభుత్వ పాఠశాలల కోసం గానీ చేసిందేమీ లేదు. ఇప్పుడు కొమరయ్యను గెలిపిస్తే అదే పరిస్థితి నెలకొంటుందని చర్చించుకుంటున్నారు. నిత్యం వ్యాపారాలతో తీరిక లేకుండా ఉండే కొమరయ్యను ఎమ్మెల్సీగా ఆయనకున్న బిజినెస్ సామ్రాజ్యాన్ని విస్తరించుకుంటారే తప్ప ప్రభుత్వ విద్యకు, ప్రభుత్వ పాఠశాలలకు, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఒరిగేదేమి లేదని చర్చ జరుగుతోంది. ఆయన గతంలో చేసిన కొన్ని సామాజిక కార్యక్రమాలు కూడా పబ్లిషిటీ కోసం తప్ప సమాజాన్ని ఉద్ధరించాలనే ఉద్దేశ్యంతో కాదనే విమర్శలు వినిపిస్తున్నాయి. సామాన్యులు ఎవ్వరైనా తనను కలవడానికి వెళ్తే అపాయిమెంట్ కూడా ఇవ్వరని, అలాంటి వారు పేద విద్యార్థులు చదువుకునే పాఠశాలలకు ఏమి చేస్తారని కొందరు విద్యావంతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఐటీఐఆర్ ఫుల్ ఫాం నాకు తెలియదు

- రఘునందన్ అంత నేను చదవుకోలేదు..
- కానీ ఐటీఐఆర్ వల్ల రాష్ట్రానికి కలిగే లాభం తెలుసు
- బీజేపీ ఎంపీ రఘునందన్ రావుకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ట్రాంగ్ జగ్గారెడ్డి కౌంటర్

**మెదక్, ఫిబ్రవరి 14 సిరి న్యూస్:** టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి బీజేపీ ఎంపీ రఘునందన్ రావు పై సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ . 'నాకు ఐటీఐఆర్ ఫుల్ ఫాం తెలియదు నేను రఘునందన్ అంత చదువుకోలేదన్నారు , ఐటీఐఆర్ ఫుల్ ఫాం తెలియకున్నా.. దాని వల్ల రాష్ట్రానికి కలిగే లాభాలు తెలుసన్నారు. గతంలో సంగారెడ్డిలో ఐఐటీ పెట్టాలనుకుంటున్నానని వైఎస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు.ఆ రోజు నాకు ఐఐటీ అంటే ఏమిటో తెలియదు, సీఎం అడిగారంటే ఇంపార్టెంట్ అని వెంటనే ఓకే చెప్పాను. ఐటీఐఆర్ మీద కంటే ప్రజల జీవితాలపై నాకు అవగాహన ఎక్కువ అని జగ్గారెడ్డి అన్నారు. రఘునందన్‌కు చదువు అహంకారం నేర్పిందని సీరియస్ అయ్యారు.నీ లాగా లా బుక్స్ చదవలేదని, ప్రజల మనస్తత్వం చదివా ప్రజల అవసరం గుర్తించానని అన్నారు.ఐటీఐఆర్ ఫుల్‌ఫామ్ ముఖ్యమా.. ఐటీఐఆర్ ముఖ్యమా అని ప్రశ్నించారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక ఐటీఐఆర్ను గాలికి వదిలేసారని, రాహుల్ ప్రధాని అయిన రోజునే ఐటీఐఆర్ కు కొబ్బరికాయ కొట్టిస్తా అని కీలక ప్రకటన చేశారు. అంతలోపు బీజేపీ ఎంపీలే ఐటీఐఆర్ తీసుకొస్తే స్వయంగా నేనే వారికి సన్మానం చేస్తానని అన్నారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం అని మోడీ దుకానం సర్దేయడం కూడా ఖాయమని జగ్గారెడ్డి జోస్యం చెప్పారు.



# గుమ్మడిదలను మరో లగచర్ల చేయకండి!

- తక్షణమే డంపింగ్ యార్డును రద్దు చేయాలి
- డంపింగ్ యార్డ్ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావిస్తా
- ప్రజాభిప్రాయం లేకుండా ఏర్పాటు చేయడం సరికాదు
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు
- జేఏసీ రిలే నిరాహారదీక్ష శిబిరాన్నిసందర్శించిన హరీష్‌రావు



**గుమ్మడిదల రూరల్ , ఫిబ్రవరి 14(సిరి న్యూస్)** గుమమ్మడిదల మండలం ప్యారా నగర్ లో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డును తక్షణమే రద్దు చేయాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్యరావు, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు తో కలిసి శుక్రవారం గుమ్మడిదల మున్సిపాలిటీలో జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ భూగర్భ జలాలు కలుషితం, పర్యావరణం దెబ్బతింటుందని, పిల్లల ఆరోగ్యాలు నాశనమవుతాయని, రోగాలు వస్తాయని ఇక్కడి ప్రజలు పది రోజులుగా ఆందోళన చేస్తున్నా పోలీస్ బలగాలను పెట్టి రాత్రికి రాత్రి పనులు చేయడం దారుణం అన్నారు. ప్రజల అభిప్రాయాలను సేకరించకుండా గ్రామాలకు ఇబ్బందులు ఎదురయ్యే ఈ డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేయడం సరైనది కాదని అన్నారు. ప్రజల అభిప్రాయాలను పక్కనపెట్టి డంపింగ్ విషయంలో దుర్మార్గంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. సంగారెడ్డి జిల్లాలోని గుమ్మడిదలలో కూరగాయ పంటలు పండించడంలో ఆదర్శవంతమైన రైతులు ఉన్నారని అన్నారు, ప్రజల అభిప్రాయ సేకరణ తప్పకుండా తీసుకోవాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేనిచోట దూర ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లగచర్లలో పోలీసులను పెట్టి గిరిజన రైతుల భూములను తీసుకున్నట్లుగా గుమ్మడిదలను మరో లగచర్ల చేయకండని హెచ్చరించారు. ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు . ఇందిరమ్మ రాజ్యంలో ఎమర్జెన్సీ తలపించే విధంగా పోలీసులను పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శించారు. ఓట్లు వేసి అధికారంలోకి తెచ్చిన పాపానికి డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం సరైంది కాదన్నారు. డంపింగ్ యార్డ్ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావిస్తానని అన్నారు. బర్లు, గొర్లు, పిల్లలు, ట్రాక్టర్లతో ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతమైన తీరులో పోరాటం చేస్తున్నారని అన్నారు. ఈ విషయమై ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచాలన్నారు. ఎయిర్ ఫోర్స్ అధికారులు సైతం డంపింగ్ యార్డ్ ను వద్దని జిల్లా కలెక్టర్లకు లెటర్ రాశారన్నారు. కోర్టు కూడా రెండుసార్లు పనులను నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసినా పనులు కొనసాగిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్, జిహెచ్ఎంసి కమిషనర్ బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు. బలవంతంగా ప్రజలకు ఇబ్బందులను గురి చేస్తున్న జిహెచ్ఎంసి కమిషనర్ మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వం దిగివచ్చి పనులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రజల నిర్ణయాన్ని గౌరవించి ఈ డంపింగ్ యార్డ్ ఏర్పాటను తక్షణమే రద్దు చేయాలని లేదంటే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదు అన్నారు. జేఏసీ అధ్యక్షులు చిమ్ముల జైపాల్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, ఆదర్శ రెడ్డి, కొలాన్ బాల్రెడ్డి, వెంకటేష్ గౌడ్ మాజీ జెడ్పీటిసి కుమార్ గౌడ్ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొత్త పల్లి ప్రభాకర్ రెడ్డి, రాజేష్, నరసింహారెడ్డి మద్దుల బాల్రెడ్డి సంతోష్‌రెడ్డి, సదానంద రెడ్డి ముదిరాజ్ సంఘం నాయకులు జేఏసీ నాయకులు, రైతు సంఘాల నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### రిలే నిరాహార దీక్షలో ముదిరాజు సంఘం..

డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రిలే నిరహార దీక్షలో భాగంగా శుక్రవారం నాడు గుమ్మడిదల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నాగయ్య నేతృత్వంలో దీక్షలో పాల్గొన్నారు. ఈ దీక్షలో ఉపాధ్యక్షులు ఆంజనేయులు, బిక్షపతి, నర్సింలు, శంకర్, భాస్కర్, భాషయ్య, మల్లేష్, చిన్న ఆంజనేయులు, రాజు, శ్రీశైలం, నారాయణ స్వామి, యధా కిషన్, శంకరయ్య దీక్షలో పాల్గొన్నారు. సాయంత్రం నిమ్మరసంతో దీక్ష విర మింప చేశారు. డంపింగ్ యార్డ్ ఏర్పా టు చేయడం వల్ల వ్యవసాయ పనులలో నిత్యం పడరాని పాటలు పడవలసి వస్తుందని నినాదాలు చేశారు. అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకిస్తున్నా ప్రభుత్వం మాత్రం చర్యలు తీసుకోవడం లేదన్నారు. అదేవిధంగా నల్లవల్లి కొత్తపల్లి గ్రామాలలో నిరసన కార్యక్రమాలను చేపట్టారు.



# నీళ్ల కోసం పోరాటానికి సిద్ధమవుదాం!

- సంగమేశ్వర, బసవేశ్వర సాగునీటి ప్రాజెక్టులను కాంగ్రెస్ నిర్వీర్యం
- ఎత్తిపోతల పథకాలను పూర్తి చేసేదాకా నిలదీస్తాం
- బీఆర్ఎస్ కార్యకర్తలను సమాయత్తం చేయండి
- మాజీ మంత్రి హరీష్‌రావు
- సంగారెడ్డి జిల్లా ముఖ్య నేతలకు దిశా నిర్దేశం

**(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో మరోమారు నీటి కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఏర్పడుతుందని, ఇందుకు అందరు సిద్ధం కావాలని బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు పిలుపునిచ్చారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లాకు చెందిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సునీతా లక్ష్మారెడ్డి, చింతా ప్రభాకర్, మాణిక్ రావు, మాజీ ఎమ్మెల్యేలు భూపాల్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ శివ కుమార్, మాజీ జెడ్పీ చైర్మన్ జైపాల్ రెడ్డి, ముఖ్య నాయకులతో హరీష్‌రావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ...4 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఆరాటపడిన కేసీఆర్ ఆకాంక్షను నెరవేర్చుదామన్నారు. రైతులకు మేలు జరిగేలా భవిష్యత్తు కార్యాచరణ రూపొందించాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల పథకాల పనులు ప్రశ్నార్థకంగా మారిన నేపథ్యంలో అనుసరించాల్సిన కార్యాచరణపై విశ్లేషించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు త్వరలో చేసే పోరాటం గురించి వివరించారు. సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టు పనులను వెంటనే పూర్తి చేయాలనే డిమాండ్ తో, ఆ ప్రాజెక్టుల నిర్దేశిత ఆయకట్టు ప్రాంతాల్లో బీఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రెండేళ్ల క్రితం 2022 ఫిబ్రవరి 21న నారాయణఖేడ్ లో అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ ఈ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారన్నారు. అధికారంలోకి వచ్చి 14నెలలు గడుస్తున్నా కాంగ్రెస్ పార్టీ ఆ ప్రాజెక్టుల వైపు తొంగి కూడా చూడలేదన్నారు. దీంతో సంగారెడ్డి జిల్లా నారాయణ్ ఖేడ్, ఆందోల్, సంగారెడ్డి, జహీరాబాద్ నియోజకవర్గ ప్రజల సాగు నీరు కలగానే మారిందన్నారు. దీంతో ప్రభుత్వంలో కదలిక తెచ్చి, ప్రాజెక్టులు పూర్తి చేయించి దాదాపు 4 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించేందుకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంగమేశ్వర, బసవేశ్వర సాగునీటి ప్రాజెక్టులపై పోరాటానికి సిద్ధం అవుదామని, ఆ దిశగా సంసిద్ధం కావాలని హరీష్‌రావు పిలుపునిచ్చారు.

# పాఠశాలలకు విడుదలైన నిధులను అవసరాలకు ఖర్చు చేయాలి

- కొనుగోలు చేసిన సామాగ్రి పాఠశాలల్లో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలి
- ప్రతి రూపాయికి సంబంధించి లెక్కలను రికార్డులను మెయింటైన్ చేయాలి
- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి
- పోతిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**సంగారెడ్డి, ఫిబ్రవరి 14 (సిరి న్యూస్):** స్కూల్ గ్రాంట్, స్పోర్ట్స్ గ్రాంట్ నిధులతో పాఠశాలకు అవసరమైన వస్తువులు కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు. కొనుగోలు చేసిన సామాగ్రి పాఠశాలలో అందుబాటులో ఉండాలన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు కొనుగోలు చేసిన సామగ్రికి సంబంధించి రికార్డులు మెయింటైన్ చేయాలన్నారు. విద్యాశాఖపై కలెక్టర్ సమీక్ష చేశారు. పోతిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఇది పరీక్షల సమయం.. కష్టపడి చదవాలన్నారు. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలకు ప్రభుత్వం కేటాయించిన స్కూల్ గ్రాంట్, స్పోర్ట్స్ గ్రాంట్, ఇతర నిధులను పాఠశాలల అవసరాలకి ఖర్చు చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు విద్యాశాఖ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో జిల్లా విద్యాశాఖ అధికారి, సంరక్ష కోఆర్డినేటర్లు, డిసిఈబి కార్యదర్శితో విద్యాశాఖ కార్యక్రమాలు పదోతరగతి వార్షిక పరీక్షలు



పాఠశాలకు విడుదలైన నిధులు గురించి ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ అధికారుల ఉద్దేశించి మాట్లాడారు. పాఠశాలలకు విడుదలైన నిధులను ప్రధానోపాధ్యాయులు పాఠశాలల అవస రాలకు ఖర్చు చేయాలని స్కూల్ గ్రాంటు, స్పోర్ట్స్ గ్రాంటు ఇతర నిధులను వెంటనే ఖర్చు చేసి కొనుగోలు చేసిన సామాగ్రి పాఠశాలల్లో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ప్రభుత్వం మంజూరు చేసిన ప్రతి రూపాయికి సంబంధించి లెక్కలను రికార్డులను మెయింటైన్ చేయాలని అధికారులకు సూచించారు. సమీక్ష ముగిసిన అనంతరం కలెక్టర్ పోతిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతులను పరిశీలించి వారి ప్రతిభా సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. 10వ తరగతి జీవి తంలో కీలకమైనదని పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగే అవ కాశం ఉంటుందన్నారు పదవ తరగతి పరీక్షలు సమయం దగ్గర పడు తున్నందున ప్రతిరోజు అన్ని సబ్జెక్టులు చదువు కునేలా వ్యక్తిగతంగా టైం టేబుల్ రూపొందిం చుకోవాలని సూచించారు. ఈసందర్భంగా కలెక్టర్ ప్రధానోపాధ్యా యులు ఉపాధ్యాయుల తో మాట్లాడి పాఠశా లకు వచ్చిన నిధులు ఖర్చు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల నిధుల ఖర్చు వివరాలు నివేదిక రూపంలో సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు వెంటనే ఆయా పాఠశాలలకు మంజూరైన నిధులను వెంటనే ఖర్చు చేయాలని సూచించారు. టెన్త్ విద్యార్థుల కు ప్రత్యేక తరగ తులలో టైంటేబుల్ ప్రకారం స్నాక్స్ అందించాలని తగిన ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి వెంక టేశ్వర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసం

**కాపర్ వస్తువులు అపహరణ చేసిన గుర్తు తెలియని వ్యక్తులు**

**వెల్దుర్తి, ఫిబ్రవరి 14, సిరి న్యూస్ :** వెల్దుర్తి మండల కేంద్రంలో కుడి చెరువు సమీపంలో గల రైతు పొగాకు చంద్రం వ్యవసాయ భూమి వద్ద గల విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసి దాంట్లోని కాపర్, వస్తువులను అపహరణ చేశారు. రైతు చంద్రం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.



# ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు



**చేగుంట ఫిబ్రవరి 14, సిరి న్యూస్ :** గిరిజన ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు చేగుంట పట్టణంలో ఘనంగా నిర్వహించారు శ్రీ సేవాలాల్ మహారాజ్ గుడి వద్ద మండల ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్పి లక్ష్మి నాయక్ మాట్లాడుతూ భారతదేశంలోని దాదాపు 18 కోట్ల జనాభా కలిగిన గిరిజనులకు ఒక ప్రత్యేక సెలవు దినం ఉండాలనే ఉద్దేశంతో శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ జయంతి ని సెలవుదినం గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వమే శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించి, గిరిజన భాష అయినటువంటి గోర్, బోలిని అధికార భాషగా గుర్తించి 8 వ షెడ్యూల్ లో చేర్చాలని వారు డిమాండ్ చేశా రు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు, బద్య నాయక్, ఉపాధ్యక్షులు మోహన్ నాయక్, రాష్ట్ర లంబాడి హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షులు హరిచంద్ నాయక్, చక్ర సింగ్ నాయక్, జైల్ సింగ్ నాయక్, సుభాష్ నాయక్, శంకర్ నాయక్, శేఖర్ నాయక్, ఉమ్లా నాయక్, రమేష్ నాయక్ పాల్గొన్నారు.

# మాలమహానాడు ఆధ్వర్యంలో షమీం అక్తర్ రిపోర్టులు దగ్ధం



**సంగారెడ్డి, ఫిబ్రవరి 14 (సిరి న్యూస్):** మాల మహానాడు ఆధ్వర్యంలో ఎస్సీవర్గీకరణపై షమీం అక్తర్ రిపోర్టులను దగ్ధం చేశారు. మాల మహానాడు జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు డివిజన్ అధ్యక్షులు బైండ్ల అశోక్ కుమార్, ఉపాధ్యక్షులు సురేష్, రవీందర్, ప్రమోద్, ఉదయ్, నందకిషోర్, మోహన్, రాజ్ సాగర్ విజయరావు, రమేష్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ పురుషోత్తం పాల్గొన్నారు.

# ఘనంగా దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు



**సంగారెడ్డి, ఫిబ్రవరి 14(సిరి న్యూస్):** అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 104వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా పనిచేశారు. రెండుసార్లు అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా, అవ్వడం కూడా వీరి ప్రత్యేకతల్లో ఒకటి. ఈయన కాంగ్రెస్ పార్టీ తొలి దళిత అధ్యక్షుడు కూడా. 38 సంవత్సరాల పిన్న వయసులో ముఖ్యమంత్రి అయినా ఘనత వీరికే దక్కింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు, పంబల్ల దుర్గ ప్రసాద్, జిల్లా గౌరవ అధ్యక్షులు బైండ్ల అశోక్ కుమార్, తెలంగాణ అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు కొండాపురం జగన్ సాగర్ మోహన్ రాజ్ సురేష్ అదేవిధంగా సంఘం పెద్దలు అనంతయ్య, నాగయ్య, విజయరామ్, నందకిషోర్ పట్టణ ఉపాధ్యక్షులు ప్రమోద్ రమేష్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ పురుషోత్తం, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# దువ్వ కుంట పెద్దవాగులో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**ఐడిఏ బొల్లారం, ఫిబ్రవరి 14(సిరి న్యూస్):** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం మాదారం గ్రామపంచాయతీ దువ్వ కుంట పెద్దవాగులో మృతదేహం లభ్యమైనట్లు బొల్లారం సిఐ రవీందర్ రెడ్డి తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుని వద్ద ఉన్న డ్రైవింగ్ లైసెన్స్ ఆధారంగా చూస్తే మహారాష్ట్రకు చెందిన గౌతమ్ గైక్వాడ్‌గా తెలుస్తోందన్నారు. మృతుని యొక్క పూర్తి సమాచారం ఎవరికైనా తెలిసినట్లయితే ఐడిఏ బొల్లారం పోలీస్ స్టేషన్ 8712656729, 8712661841 నంబర్లకి సంప్రదించాలని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రవీందర్ రెడ్డి తెలిపారు.



## దామోదరం సంజీవయ్యకు ఘన నివాళులు



**అందోల్, ఫిబ్రవరి 14 సిరి న్యూస్:** నిజాయితీకి, నిరాడంబరత్వానికి, విలువలకు మారుపేరైన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి దళిత మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య104వ జయంతి సందర్భంగా రాష్ట్రమంత్రి దామోదర్ రాజనర్సింహ హైదరాబాద్ లోని తన నివాసంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ..దేశంలోనేతొలిదళితముఖ్యమంత్రిగా విశిష్ట సేవలను అందించిన సంజీవయ్య గారి జీవిత ప్రస్థానం ఆద్యంతం స్ఫూర్తిదాయకం, ఆదర్శనీయమన్నారు. ఆ మహానుభావుని జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకోవడం తెలుగు జాతికి గర్వకారణమన్నారు.

## ఆకట్టుకున్న దేవి భాగవత పురాణ ప్రవచనం



**సదాశివపేట, ఫిబ్రవరి 14 (సిరి న్యూస్):** శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠం, శ్రీ గురు గంగాధర మహా స్వామి ఆశ్రమం 29వ వార్షికోత్సవ మహోత్సవాన్ని పురస్కరించుకొని రెండవ రోజు షట్స్థల బ్రహ్మ 108 శ్రీశ్రీశ్రీ శివయోగి శివాచార్య మహా స్వామి సాన్నిధ్యమున స్వామికి రుద్రాభిషేకం ,చండీ హవనము, మహా మంగళహారతి నిర్వహించారు. సాయంకాలం డాక్టర్ మహంతయ్య స్వామిశ్రీ దేవి భాగవత పురాణ ప్రవచనం ఆకట్టుకుందని అర్చకులు జంగం మహేష్ స్వామి అన్నారు. ఈ ప్రవచన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీరశైవ సమాజం చౌకీమట్టం అధ్యక్షులు చీల మల్లన్న, కోశాధికారి పూలు మామిడి వీరేశం,తుమ్మలపల్లి శంకర్ శాంతప్ప సంగమేశ్వర్ సమాజ సభ్యులు పాల్గొన్నారు.

## పుల్వామా వీర జవాన్లకు నివాళి



**ఐడీపీ బొల్లారం, ఫిబ్రవరి 14 సిరి న్యూస్ :** కాంగ్రెస్ నాయకుడు ప్రవీణ్ రెడ్డి బొల్లారం పబ్లిక్ స్కూల్లో జరిగిన కార్యక్రమంలో పుల్వామా వీర జవాన్ల చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుమారు 40 మంది జవాన్లను పాక్ పొట్టను పెట్టుకుందని వీర జవాన్ల స్ఫూర్తిని తీసుకొని ప్రతి ఒక్కరం మెలగాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ సువర్ణ కుమారి, కవిత టీచర్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి రామలింగేశ్వరస్వామి ఉత్సవాలు

▪ భక్తుల కోసం ఏర్పాట్లు పూర్తి



**ఝరాసంగం, ఫిబ్రవరి 14 సిరి న్యూస్:** మండల పరిధిలోని మాచునూర్ గ్రామ శివారులో భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లుతున్న శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలు శనివారం నుండి ఘనంగా ప్రారంభమం కానున్నాయి. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు నిర్వహించారు. ఆలయ ఆవరణలో చలువ పందిళ్లను వేశారు. భక్తుల కోసం నీటి సౌకర్యార్థం ఆలయ ముందు భాగంలో నూతన బోరు ను వేయించారు.ఆలయానికి పెద్ద సంఖ్యలో తరలి రానున్న భక్తులు కర్ణాటక తో పాటు జిల్లా నలుమూలల నుంచి భక్తులు ఈ ఉత్సవాలకు అధిక సంఖ్యలో తరలి రానున్నారు. ప్రతి అమావాస్య కు ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. దీని దృష్టి లో ఉంచుకొని భక్తుల కోసం ఏర్పాట్లు పూర్తి చేశారు.ఉత్సవ కార్యక్రమాలు ఇలా... ఆలయంలో ఉదయం స్వామి వారికి ప్రత్యేక అభిషేకా కార్యక్రమాలు నిర్వహిస్తారు. 15 న గౌరి గణపతి, ధ్వజారోహణం, 16న అహిత కళశ పూజ,మంగళ హారతి, 17 న రామ లింగేశ్వర స్వామి రుద్రాభిషేకం తదితర కార్యక్రమాలు కొనసాగనున్నాయి. ఈ ఉత్సవాలకు బర్దీపూర్ ఆశ్రమ పీఠాధిపతి వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహారాజ్ తో ఇతర ఆశ్రమాల పీఠాధిపతులు హాజరు కానున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# ఘనంగా సంత్‌సేవాలాల్ జయంతి వేడుకలు

▪ వేడుకల్లో పాల్గొన్న ఖేడ్ ఎమ్మెల్యే పి సంజీవరెడ్డి





**నారాయణఖేడ్, ఫిబ్రవరి 14 (సిరి న్యూస్):** ఖేడ్ మున్సిపల్ పట్టణంలోని మా ఫంక్షన్ హాల్ లో శుక్రవారం బంజారా ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా మా ఫంక్షన్ హాల్లో శ్రీ సంగ్రామ్ మహారాజ్ కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సేవాలాల్ మహారాజ్‌కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నారాయణఖేడ్ లో బంజారా భవన్ ను త్వరలోనే ఏర్పాటు చేస్తా మని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో దేవిదాస్ మహారాజు, కారుబారి పూజారులు, ఉద్యోగ సంఘాల నేతలు,ప్రజా ప్రతినిధులు,నాయకులు,మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు

- చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి
- జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మజ రాణి




**సంగారెడ్డి, ఫిబ్రవరి 14 ( సిరి న్యూస్):** యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మజ రాణి అన్నారు. శుక్రవారం ఐడీవోసీ లోని సమావేశ మందిరం లో మాదక ద్రవ్యాల నిర్మూలన నార్కోటెక్ కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... యువత మత్తు పదార్థాలకు లోనవ్వకుండా దూరంగా ఉండాలని ఆదిశగా అనుబంధ శాఖల అధికారులు అవగాహన కల్పించాలని అన్నారు. గంజాయి సాగు చేస్తే శిక్షకు గురవుతారని రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. డ్రగ్స్ అమ్మే వారి గురించి పౌరులు తమ బాధ్యతగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. బస్సు లు, వాహనాలను తనిఖీ చేయాలని, సరిహద్దు ప్రాంతాలలో గట్టి నిఘా వేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలపై జిల్లాలో పాఠశాలు, కళాశాలల్లో, గ్రామాల్లో వివిధ రకాల ప్రభుత్వ శాఖల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు జీవితంలో స్థిర పడాల్సిన సమయంలో దురలవాట్లకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని, రాబో యే భవిష్యత్తును బంగారు బాటలు వేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్ చంద్, సంగారెడ్డి డిఎస్పి సత్తి గౌడ్, వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖ, వైద్య శాఖ, ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపల్స్, ప్రైవేటు కళాశాల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

- వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి
- అధికారులు దత్తత తీసుకున్న పాఠశాలలో 10 /10 జీపీఏ వచ్చే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలి
- ప్రత్యేక శ్రద్ధ చూపి వెనకబడిన విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా చర్యలు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
- పాఠశాలల ప్రత్యేక అధికారులు, విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ టెలికన్ఫరెన్స్



**సంగారెడ్డి, ఫిబ్రవరి 14 (సిరి న్యూస్ ):** జిల్లాలోని ఆయా మండలాల ప్రత్యేక అధికారులు దత్తత తీసుకున్న పాఠశాలలలో పదవ తరగతి వార్షిక పరీక్షలలో శత శాతం ఉత్తీర్ణత సాధించేలా చూడాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. శుక్రవారం జిల్లాలోని పాఠశాలల ప్రత్యేక అధికారులు, విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడారు. ప్రత్యేక అధికారులు దత్తత తీసుకున్న ఉన్నత పాఠశాలలో ఎక్కువ మంది విద్యార్థులు 10 /10 జీపీఏ మార్కులు సాధించేలా అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆయా పాఠశాలల ప్రత్యేక అధికారులు, విద్యాశాఖ అధికారులకు సూచించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక టీచర్‌ను ఏర్పాటు చేసి వారి వెనుకబాటుకు గల కారణాలను విశ్లేషించి వారి సమస్య పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టాలని వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపి వెనకబడిన విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళలో ఆయా మండల పరిధిలో ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ప్రత్యేక తరగతులను తనిఖీ నిర్వహించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన స్నాక్స్ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు .ఆయా పాఠశాలలో సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పరిశీలన




**శివంపేట, ఫిబ్రవరి 14 (సిరి న్యూస్ ):** శివంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను నరసాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి సందర్శించారు. రాబోయే గ్రాడ్యుయేట్ ,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మైపాల్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి సూచించారు. ఓటర్లు ఉన్న ప్రతి గ్రామంలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో శివంపేట తహసిల్దార్ కమలాద్రి చారి పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం

- 8 మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు
- వచ్చే రాష్ట్ర బడ్జెట్లో బసవేశ్వర సంగమేశ్వర ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలి
- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణి



**సంగారెడ్డి, ఫిబ్రవరి 14 ( సిరి న్యూస్ ):** కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని, ఎనిమిది మంది ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ అన్నారు ఈరోజు కల్హేర్ మండలానికి వచ్చిన సందర్భంగా సమావేశంలో అయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ 50 లక్షల 63 వేల కోట్లతో ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపడితే ఏ ఒక్క విభజన హామీలు అమలకు నోచుకోలేదని అన్నారు రాష్ట్రం నుండి 8 మంది బీజేపీ ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న రాష్ట్రానికి నిధులు తీసుకురావడంలో పూర్తిగా విఫలమైయారు అని అన్నారు. రాష్ట్రానికి న్యాయం జరిగేలా బడ్జెట్లో సవరణలు చేయాలని డిమాండ్ చేశారు. వచ్చే రాష్ట్ర బడ్జెట్లో నారాయణఖేడ్ అందోల్ జహీరాబాద్ సంగారెడ్డి ప్రజలకు ఉపయోగపడే బసవేశ్వర సంగమేశ్వర ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని అన్నారు రైతు రుణమాఫీ కానీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని అన్నారు రైతు భరోసా వెంటనే అర్హులైన రైతులందరికీ డబ్బులు వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆరు గ్యారంటీల అమలు నత్తనక్క నడుస్తుందని వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు.

రైతుల భూ సమస్యలను భూమాత చట్టంతో వెంటనే పరిష్కారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు పెన్షన్లు అరులైన వారందరికీ ఇవ్వాలని అన్నారు లేనిపక్షంలో ప్రజల సమీకరించి పోరాడతామని ప్రభుత్వం హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు దత్తు బాబురావు శ్రీనివాస్ భూమయ్య మల్లేష్ సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# గౌరీ శంకర్ కుటుంబానికి హరీష్‌రావు పరామర్శ



**గుమ్మడిదల, ఫిబ్రవరి 14 (సిరి న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గౌరీ శంకర్ గౌడ్ ఇటీవల మృతి చెంచారు. శంకర్ గౌడ్ కుటుంబ సభ్యులను మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్యరావు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు శుక్రవారం పరామర్శించారు ఈ సందర్భంగా ఆయన హరీష్‌రావు మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొలను బాల్ రెడ్డి, వెంకటేశం గౌడ్, గోవర్ధన్ రెడ్డి, కుమార్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, అలేటి శ్రీనివాస్ రెడ్డి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ వార్షికోత్సవ వేడుకలకు ఆహ్వానం



**చేగుంట, ఫిబ్రవరి 14 సిరి న్యూస్ :** మెదక్ జిల్లా చేగుంట మండల పరిదిలోని బోనాల కొండ పూర్ గ్రామం లో ఫిబ్రవరి 14 నుండి 18 వరకు నిర్వహించే శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి వార్షికోత్సవ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా చేగుంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్‌కు మండల కమిటీకి ఉత్సవాలకు రావాలని ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, జనరల్ సెక్రటరీ కొండి శ్రీనివాస్ ఓబీసీ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు, ఎస్సి సెల్ అధ్యక్షులు స్టాలన్ నర్సిములు, కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కేసులను సత్వరమే పరిష్కరించాలి

## మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్




**పెద్ద శంకరంపేట, ఫిబ్రవరి 14 (సిరి న్యూస్):** కేసులను సత్వరమే పరిష్కరించాలని మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్ ఆదేశించారు. శుక్రవారం పెద్ద శంకరంపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించి సిబ్బందితో మాట్లాడి కేసుల వివరాలు తెలుసుకున్నారు. పెండింగ్ కేసులను సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పెద్ద శంకరంపేట మండల వ్యాప్తంగా కేసుల వివరాలపై పలు రికార్డులను పరిశీలించి ఆరా తీశారు. సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని రాత్రి వేళల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద శంకరంపేట ఎస్సై శంకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతినిత్యం దైవ కార్యక్రమాలకు కొంత సమయం కేటాయించాలి



**గుమ్మడిదల, ఫిబ్రవరి 14 సిరి న్యూస్:** ప్రతినిత్యం దైవ కార్యక్రమాలకు కొంత సమయం కేటాయించాలని రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవనంద సరస్వతి స్వామి అన్నారు. గుమ్మడిదల మండలం పరిధిలోని అనంతారం గ్రామంలో పోచమ్మ దేవాలయకు గురువారం శంకుస్థాపన చేశారు. శ్రీశ్రీశ్రీ మాధవనంద సరస్వతి స్వామి కరకములములచే పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం శంకుస్థాపన చేశారు. ఆలయ నిర్మాణంకు చిమ్ముల లలిత నరసింహారెడ్డి కుమారులు గోవర్ధన్ రెడ్డి, నరేందర్ రెడ్డి దాతల ఆర్థిక సహాయంతో దేవాలయ నిర్మాణంను చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు తలారి భాస్కర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ ముదిరాజ్, యాదిరెడ్డి, రవీందర్ రెడ్డి, సూర్యనారాయణ, చక్రపాణి, గోపాల్ , రమణ, దయాకర్ రెడ్డి, బాల్ రెడ్డి, శ్రీనివాస్ గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిభావంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. దైవ కార్యక్రమాలకు సమయం కేటాయించాలి.. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి శ్రీశ్రీశ్రీ మాధవనంద సరస్వతి స్వామి మాట్లాడుతూ ప్రతినిత్యం దైవ కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ కొంత సమయం కేటాయించాలని భక్తులకు సూచించారు. దైవ దర్శనంతో అన్ని కార్యక్రమాలు విజయవంతం అవుతాయన్నారు. దైవ నామస్మరణ చేస్తే జీవితం సాఫీగా సాగుతుందని తెలిపారు. గ్రామదేవతలను పూజించడం వలన గ్రామంలో అంతా మంచి జరుగుతుందని తెలిపారు.

# పేదింటి ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సహాయం



**శివంపేట్, ఫిబ్రవరి 14 ( సిరి న్యూస్):** శివంపేట్ మండల్ భీమ్లా తండా గ్రామ పంచాయతీ లో గుగులోత్ జంకుదేవుల దంపతుల రెండవ కూతురు రాజేశ్వరి వివాహానికి, ప్రముఖ సంఘ సేవకులు,మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త 5000 రూపాయలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ చేన్ననాయక్,మాజీ సర్పంచ్ కాట్రోత్ లక్ష్మణ్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు నరేష్ నాయక్,దేవేందర్ నాయక్, సురేష్ నాయక్, సేవాగ్,బాల్య నాయక్ భూగ్య,రాజేందర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బైకు అదుపుతప్పి ఒకరు మృతి



**వెల్దుర్తి, ఫిబ్రవరి 14 సిరి న్యూస్:** మాసాయిపేట మండలంలోని 44వ జాతీయ రహదారిపై శుక్రవారం ఓ బైకు అదుపుతప్పి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం దౌల్తాబాద్ మండలం ఇందుప్రియల్ గ్రామానికి చెందిన రవి (27), శివకుమార్(29), మహేష్ ముగ్గురు పని నిమిత్తం తూప్రాన్ కు వెళుతుండగా మార్గమధ్యంలో మాసాయిపేట వద్ద 44 జాతీయ రహదారిపై వేగంగా వచ్చి బైకు అదుపుతప్పి డివైడర్ కు ఢీకొట్టడంతో రవి అనే యువకుడు అక్కడికక్కడే మృతి మృతి చెందాడు. శివకుమార్ మహేష్‌లకు సల్ప గాయాలు అయ్యాయి. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# మంచిగా ఉంటే మంచిగా పనిచేస్తా

- బేధాలు లేకుండా సహకరిస్తా.. వ్యతిరేకించి ప్రచారం చేస్తే ఊరుకునేది లేదు..
- ఐకమత్యంతో స్థానిక ఎన్నికల్లో విజయం సాధిస్తాం
- మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు
- రామాయంపేటలో మాజీ జెడ్పిటిసి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నిజాంపేట మాజీ ఎంపీపీతోపాటు పెద్దఎత్తున కాంగ్రెస్ చేరికలు



**రామాయంపేట, ఫిబ్రవరి 14(సిరి న్యూస్):** మంచిగా ఉంటే మంచిగా పని చేస్తానని ఏ పార్టీ ఏ వ్యక్తులకు భేదం లేకుండా అందరికి సహకారం అందించడం మైనంపల్లి నైజమని ,వ్యతిరేకంగా అనవసరంగా ప్రచారం చేస్తే ఊరుకునేది లేదని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు ఆయన రామాయంపేట నిజాంపేటమండల లా నుండి కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎత్తున మాజీ జెడ్పిటిసిలు ఎంపిటిసిలు ఎంపీపీలు సర్పంచులు నాయకులు పార్టీలో చేరికలు సందర్భంగా రామాయంపేట మాజీ జెడ్పిటిసి రాజకీయ చతురుడు సరాపు యాదగిరి ఆధ్వర్యంలో మాజీ టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ బెజవాడ నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన పెద్ద ర్యాలీ సమావేశానికి ఆయన ప్రత్యేక అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశానికి రక్ష అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రధాన మంత్రులు ఇందిరా గాంధీ రాజీవ్ గాంధీలు దేశం కోసం ప్రాణాలు త్యాగం చేశారన్నారు రాహుల్ గాంధీ చిన్నప్పటినుండి కూడా తమ నానమ్మ తండ్రి హత్యలను చూస్తూ కూడా నేటి కూడా దేశానికి సేవ చేయడానికి ముందుకు వచ్చారన్నారు సోనియాగాంధీ కావాలంటే ప్రధానమంత్రి అయ్యేదని కానీ పార్టీ బాగోగుల కోసం ఆమె ప్రధానమంత్రి పదవిని వదిలి వేసిందన్న రూ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలోకి పెద్ద ఎత్తున జరిగిన సందర్భంగా తెలంగాణ అధికార కాంగ్రెస్ ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్ మాట్లాడుతూ లేవనెత్తిన అందరికీ సమాన గౌరవం గుర్తింపు కావాలన్న విషయంపై హనుమంతరావు స్పందిస్తూ అందరిని గుర్తించడం జరుగుతుందన్నారు ఎవరైనా అందరూ ఒకటే కుటుంబ సభ్యులను గుర్తించాలన్నారు దానిలో బేధాభిప్రాయాలు ఉండవని ఆయన తెలిపారు గత ప్రభుత్వం చేసిన పాపాలకు నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పాలతో అనుభవిస్తుందన్నారు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను ఎట్టి పరిస్థితుల్లో కూడా పూర్తి చేయడం వచ్చే స్థానిక ఎన్నికలతో పాటు ప్రస్తుతం ఎమ్మెల్సీ 15 కూడా కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని నమస్తే అన్న ప్రజలు సహకరి జరుగుతుందన్నారు కానీ సమయ సమయాలను గుర్తించి ప్రభుత్వానికి నాయకులకు కాంగ్రెస్ పార్టీకి సహకరించాలని ఆయన ప్రజలను కోరారు వచ్చే స్థానిక ఎన్నికల తో పాటు ప్రస్తుతం జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలు కూడా కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది అన్నారు కానీ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అందరూ ఐక్యమత్యంతో పని చేయవలసిన అవసరం ఎంత అయినా ఉందని ఆయన కోరారు.

టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాత్ రావు మాట్లాడుతూ ఎంతమంది వచ్చినా ఎన్ని పార్టీల నుంచి వచ్చిన నాయకులకు కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఆహ్వానం పలుకుతుందన్నారు ఇప్పటికి కూడా మైనంపల్లి రోహిత్ రావు ఆధ్వర్యంలో 15 కోట్ల అభివృద్ధి పనులు ఇవ్వడం జరిగిందన్నారు నిజాంపేట్ రామాయంపేటలో పాఠశాలలను మెదక్ రోడ్ మంజూరు చేయడం జరిగిందన్నారు అందరికీ సమాన హక్కులు గౌరవం పార్టీలో ఉండడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో అంతకుముందు సాయంత్రం నుండి పెద్ద ఎత్తున నిజాంపేట రామాయంపేట మండలాల నుండి కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగిందన్నారు మైనంపల్లి హనుమంతరావుకు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున స్వాగతం పలుకుతూ గజమాలతో సత్కరించి సమావేశం తీసుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు రమేష్ రెడ్డి దేవ యాదగిరి చిలుక గంగాధర్ నజీరుద్దీన్ కుమార్ సాగర్ వినయ్ సాగర్ మాజీ ఎంపిటిసి నాగులు అమర్సేనారెడ్డి మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి పోచమ్మ అశ్విని శ్రీనివాస్ మోత్కూర్ రాజు సుందర్ సింగ్ నిజాంపేట మాజీ ఎంపీపీ సిద్దరాములు దోమకొండ యాదగిరి పెద్ద ఎత్తున టిఆర్ఎస్ పార్టీ నుండి పార్టీలో చేరిన రెండు మండలాల నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఆటో బైక్ ఢీకొని ఇద్దరు మృతి

**చేగుంట, ఫిబ్రవరి 14 సిరి న్యూస్:** మెదక్ జిల్లా చేగుంట మండల పరిదిలోని కర్ణాల్ పల్లి గ్రామ శివారులో ఆటో ఢీకొని ఇద్దరు మృతి జరిగిన సంఘటన చేగుంట లో జరిగింది. వివరాలకు వెళితే మక్క రాజుపేట్ ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మార్పీఎస్ గా పనిచేస్తున్నటువంటి జైత్రం తాండకు చెందిన మాలోత్ రమేష్ (39,)చందాయి పేట్ గ్రామానికి చేందిన ఎర్ర శ్రీనివాస్ (42) వీరు మక్కారాజ్ పేట్ నుండి చేగుంట కు వస్తుండగా కర్నాల పల్లి శివారులో యాక్సిడెంట్ బైక్ ను ఆటో డి కొట్టడంతో మాలోత్ రమేష్ అక్కడికక్కడే మృతిచెందారు. ఎర్ర శ్రీనివాస్ ను అంబులెన్స్‌లో తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రిని తరలించగా మార్గమధ్యంలో చనిపోయారని చేగుంట ఎస్సై శ్రీ చైతన్య కుమార్ రెడ్డి తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు,



ఎర్ర శ్రీనివాస్



మాలోత్ రమేష్